## క్లుప్తంగా

### చట్టాలపై అవగాహన అవసరం



**తిరుపతి సిటీ:** విద్యతోపాటు విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని రైల్వే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ పేర్కొన్నారు. మంగళవారం చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాలలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయవాది పూజ, కానిస్టేబుల్ శైలజ పాల్గొన్నారు.

### శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల:** తిరుమల శ్రీవారిని మంగళవారం మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, ప్రభుత్వ విప్ శ్రీకాంత్‌రెడ్డి, ఉంగుటూరు ఎమ్మెల్యే వాసుబాబు, కర్ణాటక మంత్రి సుధాకర్, ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి, నటుడు నందకుమార్ దర్శించుకున్నారు.

### సామర్థ్యాలకు అనుగుణంగా బోధన

**రామచంద్రాపురం:** విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధన చేయాలని ఎంఈఓ జయవేలు అన్నారు. మంగళవారం కన్నికాపురం, పాతకందులవారిపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఆయన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.

### ఎస్‌సీబీ బట్టీపై చర్యలు తీసుకోండి

**తిరుపతి రూరల్:** కాలనీల మధ్య విపరీతమైన కాలుష్యం వెదజల్లుతున్న ఎస్‌సీబీ ఇటుక బట్టీపై చర్యలు తీసుకోవాలని పుదిపట్ల గ్రామస్తులు కోరారు. ఆమేరకు సోమవారం పుదిపట్ల సర్పంచ్ సుధాయాదవ్, వీఆర్వో, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు శ్రీరాములు, యువజన విభాగం తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు పందేటి గోపి, వైఎస్సార్‌సీపీ పుదిపట్ల అధ్యక్షుడు మల్లారపు మహేంద్ర, తేజా, హరిష్ పాల్గొన్నారు.

### ఉచిత మెగా వైద్యశిబిరం రేపు

**తిరుపతి కల్చరల్:** ఎస్‌వీఎస్ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న పార్కు వద్దనున్న తమ ఆస్పత్రి వద్ద గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి అధినేత డాక్టర్ ఆర్.రఘురాములు ఒక ప్రకటనలో తెలిపారు. అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 9966159642ను సంప్రదించాలన్నారు.

### శాంతి భావన పెంపొందించాలి

**చంద్రగిరి(తిరుపతి రూరల్):** ప్రతి విద్యార్థిలో శాంతి భావన పెంపొందించాలని నర్సింగాపురం సర్పంచ్ చెంచురత్నం పిలుపునిచ్చారు. హిరోషిమా, నాగసాకిపై అణుబాంబు దాడి జరిగి 78 సంవత్సరాలు నిండిన సందర్భంగా మంగళవారం నర్సింగాపురంలో విద్యార్థులు శాంతి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఎంఈఓ లలిత కుమారి, జిల్లా సైన్స్ సమన్వయకర్త సారథి, కోదండపాణి పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ మహిళా కార్యకర్త మృతి

**చంద్రగిరి(తిరుపతి రూరల్):** నరశింగాపురంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ మహిళా కార్యకర్త శైలజ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందింది. నర్సింగాపురం ఎంపీటీసీ సభ్యురాలు అశ్విని, వైఎస్సార్‌సీపీ మండల నేత ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ చెంచురత్నం ఆమెకు నివాళులర్పించారు. శైలజ కుటుంబసభ్యులకు వైఎస్సార్ బీమా పథకం కింద రూ.10 వేలు, ఎంపీటీసీ అశ్విని సొంత నిధులు మరో రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు.

### గద్దర్‌కు నివాళి

**తిరుపతి కల్చరల్:** గద్దర్ మృతి బడుగు బలహీన వర్గాలకు తీరనిలోటని పలువురు సాహితీ, ప్రజా సంఘాల నేతలు తెలిపారు. బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం బాలాజీ కాలనీలోని పూలే విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. బీసీ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అక్కినపల్లి లక్ష్మయ్య, సాహితీ వేత్త సాకం నాగరాజు, తెలుగు భాష అధికార ప్రతినిధి సభ్యురాలు మస్తానమ్మ, ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.అంజయ్య, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య, పుష్ప సినిమా అసిస్టెంట్ డైరెక్టర్ కమలాకర్ నివాళులర్పించారు. బీసీ సంఘర్షణ సమితి నేతలు లక్ష్మయ్య, అశోక్‌సామ్రాట్ యాదవ్, చంద్రబాబు, ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఉమాపతి ఆచారి, రమణ, హరిప్రసాద్, సుబ్రమణ్యం, బీసీ విద్యార్థి సంఘ నేతలు భాస్కర్ యాదవ్, దాసరి సంఘ నేత వెంకటరమణ పాల్గొన్నారు.

**గద్దర్ మృతి బడుగులకు తీరని లోటు**

**చంద్రగిరి(తిరుపతి రూరల్):** ప్రజాగాయకుడు, ఉద్యమకారుడు గద్దర్ మృతి బడుగుబలహీన వర్గాలకు తీరని లోటని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటపతి మాదిగ పేర్కొన్నారు. మంగళవారం చంద్రగిరిలో ఆయన విలేకరులతో మాట్లాడారు.




# నగరాభివృద్ధిని చూసి హర్షించాలి



పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి



భూమనను సత్కరిస్తున్న కమిషనర్ హరిత, మహిళా కార్పొరేటర్లు

- మాస్టర్ ప్లాన్ రోడ్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

**తిరుపతి సిటీ:** తిరుపతి నగరాభివృద్ధిని చూసి భవిష్యత్ తరాలు హర్షించాలని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్లో మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన జరిగింది. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరం దేశంలో అభివృద్ధి చెందిన నగరాల చెంత చేర్చేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. భవిష్యత్ తరాలు హర్షించే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. తమ కౌన్సిల్లోని సభ్యుల సహకారంతో తిరుపతి అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు. ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన మాస్టర్ ప్లాన్ రోడ్లతో ప్రజలు హర్షిస్తున్నారని చెప్పారు. నగరంలో కొత్తగా మరో 14మాస్టర్ ప్లాన్ రోడ్లను నిర్మించనున్నామని, కౌన్సిల్ సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎస్వీ యూనివర్సిటీలో మూడు మాస్టర్‌ప్లాన్ రోడ్లను తీసుకురావాలని ప్రతిపాదన వున్నా, 3వ గేట్ రోడ్డుపై అభ్యంతరాలు వచ్చాయని దీంతో ప్రతిపాదనను కౌన్సిల్ ఉపసంహరించుకుందన్నారు. ఎస్వీయూ ఉద్యోగులు, విద్యార్థి సంఘాలు, వామపక్ష నాయకులతో చర్చించి మొదటి గేట్ ప్రతిపాదనలో స్వల్ప మార్పులు చేశామని, ఎస్వీ యూనివర్సిటీ గ్యాస్ గోడౌన్ మీదుగా జూపార్క్ రోడ్డుకు కలుపుతూ 80 అడుగుల రోడ్డును నిర్మించాలని కౌన్సిల్ ఆమోదించిందన్నారు. వర్సిటీలోని ప్రకాశం నగర్, ఎస్‌సీ నగర్‌ల మీదుగా జూపార్క్ రోడ్డును కలుపుతూ 80 అడుగల రోడ్డుకు ఎటువంటి అభ్యంతరాలు రాలేదని ఆ రోడ్డు నిర్మాణాన్ని యథావిధిగా నిర్మించేందుకు ఆమోదించామని తెలిపారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి బాటలోనే తామంతా నడుచుకుంటామని ఆయన తెలిపారు. కౌన్సిల్ 111 అజెండాలకు ఆమోదముద్ర తెలిపింది. నగర ప్రజల సౌకర్యార్థం రూ. 2 కోట్ల 14 లక్షలు వెచ్చించి డబుల్ డెక్కర్ బస్సును కొనుగోలు చేయాలని కౌన్సిల్ నిర్ణయించింది. దీంతో పాటు దండి మార్చ్‌కి సంబంధించిన విగ్రహాలను, దేశసేవలో తరించిన మహనీయుల విగ్రహాలను తిరుపతి నగర ప్రధాన కూడళ్లలో ప్రతిష్టించేందుకు కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి డీ అడిక్షన్ సెంటర్ ఉద్యోగులు, నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగల వేతనాలను చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. కార్యక్రమంలో 49 డివిజన్లన కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నగరపాలకసంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చప్పట్లతో ఆమోదం తెలుపుతున్న డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు

## వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ టీడీపీ

- మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇమ్రాన్ బాషా

**తిరుపతి కల్చరల్:** టీడీపీ వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్‌గా నిలిచిందని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇమ్రాన్ బాషా విమర్శించారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల క్రితం ఎస్వీ యూనివర్సిటీలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీకి అంటగడుతూ రాజకీయకుట్రకు తెరలేపే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఇద్దరి మధ్య గొడవలో మల్లిఖార్జున్‌పై దాడిని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పోలీసులు నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్వీయూ మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం చేపట్టే దిశగా డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి ప్రయత్నిస్తే టీడీపీ వివాదాలకు తెరలేపారని తెలిపారు. అభినయ్‌రెడ్డి వర్సిటీ ఉద్యోగులు, విద్యార్థి సంఘాలు, పార్టీ నేతలతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యంగా రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నేతలు దినేష్ రాయల్, కోదండ, మణి, నాగరాజు, మల్లికార్జున, విద్యార్థి సంఘ నేతలు చంద్రశేఖర్, కేదర్‌నాథ్, ప్రశాంత్, మోహన్, కృష్ణరాయల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇమ్రాన్‌బాషా

## గడప గడపలో ఆత్మీయ పలకరింపు

**తిరుపతి రూరల్:** ప్రభుత్వ విప్, తుడా చైర్మన్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి లక్ష్మి తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లిలో రెండో రోజు మంగళవారం కూడా గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తుల నుంచి విశేష ఆదరణ లభించింది. ప్రతి గడపలోనూ మంగళ హారతులతో ఆమెకు స్వాగతం పలికారు. పంచాయతీ సర్పంచ్ బొల్లినేని సుభాషిణి, వైఎస్సార్‌సీపీ నాయకులు విప్పర్ల వాసుదేవనాయుడు, బొల్లినేని శుభగిరినాయుడు, పార్టీ నాయకులతో కలిసి ప్రతి గడపకు వెళ్లి తన బిడ్డ మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.



చెర్లోపల్లిలో చెవిరెడ్డి లక్ష్మి, సర్పంచ్ సుభాషిణి

## భూమనకు వెల్లువెత్తుతున్న అభినందనలు

**తిరుపతి మంగళం:** టీటీడీ చైర్మన్‌గా నియమితులైన భూమన కరుణాకరరెడ్డికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, భారతీయ సంస్కృతి విద్యాపీఠం ఉపకులపతి ప్రొఫెసర్ కృష్ణమూర్తి, ఫైనాన్స్ ఆఫీసర్, ప్రొఫెసర్ సి. రాఘవన్, ఎల్డీసీ నల్లాని భరత్‌రాజ్ కరుణాకరరెడ్డికి అభినందనలు తెలిపారు. టీటీడీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతలు జె.భాస్కర్, ప్రసాదరావు, మనోహర్, కృష్ణయ్య, శ్రీనివాసరావు, త్యాగరాజులు, తిరుపాల్‌నాయక్ సత్కరించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, హరినాథ్‌రెడ్డి, పి.మురళి, రాధాకృష్ణ, చిన్నం పెంచలయ్య కరుణాకరరెడ్డిని సత్కరించారు. ఎస్వీ వర్సిటీ ఉద్యోగ సంఘాలు, హంస అసోసియేషన్ తిరుమల, తిరుపతి ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నేతలు కలిసి అభినందనలు తెలిపారు.



భూమనను సత్కరిస్తున్న విద్యాపీఠం ఉపకులపతి ప్రొఫెసర్ కృష్ణమూర్తి



హంస అసోసియేషన్ నేతలు



ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

## అభివృద్ధికి దిక్సూచిగా చంద్రగిరి

- ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి

**చంద్రగిరి(తిరుపతి రూరల్):** చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామంలోనూ కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్రంలోనే అభివృద్ధికి దిక్సూచిగా చంద్రగిరిని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తీర్చిదిద్దారని చంద్రగిరి ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి కొనియాడారు. చంద్రగిరి ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండలంలోని అభివృద్ధి పనులు, సంక్షేమ ఫలాలు, జరుగుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా రూపొందించేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి కృషిచేస్తున్నారన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో నెలకొన్న పలు సామాజిక సమస్యలపై ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు అధికారులను నిలదీశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరత్నం, సింగిల్ విండో అధ్యక్షుడు మల్లం చంద్రమౌళిరెడ్డి, ఎంపీడీఓ రమేష్‌బాబు, తహసీల్దార్ శిరీష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి

**కబ్జాను పట్టించుకోరా?**

చంద్రగిరి మండలం మూలపల్లి ప్రాథమిక పాఠశాల స్థలం కబ్జాకు గురవుతున్నా విద్యాశాఖాధికారులు పట్టించుకోరా అంటూ నారావారిపల్లి ఎంపీటీసీ రాజయ్య మండిపడ్డాడు. సమావేశంలో ఎంపీటీసీలు అధికారులను నిలదీశారు. నాడు నేడు పనులపై పర్యవేక్షణ కరువైందని ఎంపీటీసీలు బోస్‌చంద్రారెడ్డి, రాజయ్య, సభ్యుడు బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి ప్రశ్నించారు. పాఠశాల స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించి, కంచె ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తామని తహసీల్దార్ శిరీష హామీ ఇచ్చారు.

## సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్:** సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో తిరుపతిలోని మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటారని ఆ విద్యాసంస్థ అడ్మిన్, అకడమిక్ ప్రిన్సిపాళ్లు ఆర్.శ్రీనివాసరావు, కేవీ.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాల్లో ఆర్‌డీ. రామ్‌నిఖిల్ 400కు 306మార్కులు, ఎం.లింగేశ్వరరెడ్డి 296, టి.తేజేశ్వర్‌రెడ్డి 288, ఎ.సాయిచైతన్య 286, ఎ.మోనీషా 285, కె.లిహాస్వీ చౌదరి 284, బి.తనూశ్రీ, కె.ఈశ్వర్ సాయిశృతి 281, డి.రుతీష్ 280, జి.సోహైల్ ఆలీఖాన్ 272మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.



.రామ్‌నిఖిల్



లింగేశ్వరరెడ్డి

**ఎమరాల్డ్స్ ప్రతిభ**

**తిరుపతి ఎడ్యుకేషన్:** సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో తిరుపతిలోని ఎమరాల్డ్స్ ప్రొఫెషనల్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటినట్లు ఆ విద్యాసంస్థ డైరెక్టర్లు ఈ.గిరిధర్, కె.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాల్లో ఎస్.అభిజిత్‌కుమార్‌రెడ్డి 320, ఈ.మోహిత్‌కుమార్‌రెడ్డి 312, ఎం.దిలీప్ 296, తారకేశ్వర్‌రెడ్డి 292, ఎం.వెంకట్‌యాదవ్ 291మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.



ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఎమరాల్డ్స్ డైరెక్టర్లు




## అందరికీ సంక్షేమ పథకాలు

**రామచంద్రాపురం:** అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే డా.చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు హర్షిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం నెన్నూరు, కొత్తనెన్నూరు, బలిజపల్లిలో గడప గడపకు మీ హర్షిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ రాణి, ఆర్సీపురం ఇన్‌చార్జి గణపతినాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈఓ జయవేలు, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, మునీంద్రబాబు, జ్ఞానమ్మ, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, బాబుయాదవ్, సర్పంచులు అనసూయమ్మ, గణపతిరెడ్డి, నేతలు భానుకుమార్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, సిద్ధమునిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బాబునాయుడు, యోగానందరెడ్డి, రాజేంద్ర, భాస్కర్‌రాయల్, పుష్పకాంత్ రెడ్డి, మురళి, ప్రతాప్, కోటి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న హర్షిత్‌రెడ్డి




### డాక్యుమెంట్స్ దారిపోయినవి

నా క్లయింట్ పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం, భీమవరం టౌన్ యాదవుల వీధి ఇంటినెం.3-3-39కు చెంది ప్రస్తుతం చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం మారేపల్లి ఇంటి నెంబర్ 1-126లో నివాసమున్న బండి క్రిష్టారెడ్డి కుమారుడు బండి గుణశేఖర్, సెల్: 9704506201,7337328418 గారి తరఫున యావన్మందికి తెలియజేయడం ఏమనగా, తిరుపతి రూరల్ మండలం, నెం.14 దుర్గ సముద్రం గ్రూప్ మరియు గ్రామ లెక్క దాఖలా సర్వేనెం.32/8 గా యుండి సబ్‌డివిజన్ కాబడిన తర్వాత సర్వే నెం.32/8ఎ లోని డి.డి.నగర్ నందు ప్లాట్‌నెంబర్ 4ను [illegible] రెడ్డి కుమారుడు [illegible] రెడ్డి వద్ద 16.12.2019వ తేది నాక్లయింట్ కొన్నారు. అదే రోజు తిరుపతి రూరల్ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేసినారు. విక్రయ దస్తావేజు నెంబర్ 6391/2019 నాక్లయింట్ 28.07.2023 వ తేదిన తిరుపతి బైరాగిపట్టెడ పద్మావతి పార్క్ సమీపంలోని జిరాక్స్ తీసుకోవ దానికి వెళుతుండగా పై ఒరిజినల్ విక్రయ దస్తావేజును పోగొట్టుకున్నాడు. దీనిపై ఎం.ఆర్. పల్లి పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల నాక్లయింటుకు గాని, నాకు గాని తెచ్చి ఇవ్వవలసినదిగా కోరడమైనది. ఈ దస్తావేజును ఉపయోగించి ఎవరైన ఎటువంటి చర్యలకైనా పాల్గొంటే వారిపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.

**వాన శ్రీనివాసులు,** న్యాయవాది
తిరుపతి. సెల్ : 98854 28271